# సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్, హ్యాకథాన్

**తెలుగు జోతి హైదరాబాద్, ఆగస్టు 21:**

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో "ది షీల్డ్ ప్రోటోకాల్ సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్ అండ్ హ్యాకథాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ భద్రతా రంగంలో విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం, నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా ఆగస్టు 17 నుంచి 20 వరకు బూట్‌క్యాంప్ నిర్వహించారు. వల్నరబిలిటీ అసెస్‌మెంట్ అండ్ పెనెట్రేషన్ టెస్టింగ్ (VAPT) అంశంపై నిర్వహించిన ఈ శిక్షణలో విద్యార్థులకు 30 గంటలకు పైగా ప్రాక్టికల్ ట్రైనింగ్, లైవ్ హ్యాండ్స్-ఆన్ ల్యాబ్స్, పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వం అందించారు. అనంతరం ఆగస్టు 21న హ్యాకథాన్ నిర్వహించి విద్యార్థులకు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల--సుప్రజా టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. సుప్రజా టెక్నాలజీస్ సీఈఓ శ్రీ సంతోష్ చాలువాది ఆధ్వర్యంలో ఈ ఒప్పందం పూర్తయింది. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై పరిశ్రమ ఆధారిత శిక్షణ, ప్రాక్టికల్ లెర్నింగ్, నిపుణుల మార్గదర్శకత్వం, ఇంటర్న్‌షిప్ మరియు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థు లకు




సర్టిఫికెట్లు అందించడంతో పాటు ప్రతిభావంతులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరిశ్రమ విద్యాసంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా సైబర్ సెక్యూరిటీ రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడమే లక్ష్యమని కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కార్యదర్శి శ్రీ టి.వి. రెడ్డి, డైరెక్టర్లు శ్రీమతి . సరోజా రెడ్డి, శ్రీ .టి. అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. వెంకటరావు, డీన్ (CSE & Allied) డా. ఈ. మధుసూదన్ రెడ్డి, సీ.ఎస్.ఈ (సైబర్ సెక్యూరిటీ) HOD డా. అర్చనా బతులా గార్లకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజుగుప్త నివాసంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**
**తెలుగు జ్యోతి న్యూస్.**

ధారూర్: ధారూర్ పట్టణంలోని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజుగుప్త నివాసంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంట్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి, వరలక్ష్మి అమ్మవారిని సంప్రదాయ బద్ధంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. పూజా కార్యక్రమాలతో ఇంటి పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. వ్రతంలో భాగంగా మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించారు. పూజ అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**వరలక్ష్మి వ్రతం విశిష్టత**

హిందూ సంప్రదాయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. ముఖ్యంగా శ్రావణ మాసంలో నిర్వహించే ఈ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. వరలక్ష్మి అమ్మవారిని సంపద, సౌభాగ్యం, శ్రేయస్సుకు ప్రతీకగా భావిస్తూ కుటుంబంలో



సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని ప్రార్థిస్తారు. భక్తితో అమ్మవారిని పూజించి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రతి ఇంటిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయడం, నైవేద్యాలు సమర్పించడం, మహిళలు వ్రతాన్ని ఆచరించడం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతాయి. ఈ వ్రతం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత, ఐక్యత మరింత బలపడుతుందని పెద్దలు చెబుతారు.

ఈ సందర్భంగా రాజుగుప్త కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, వరలక్ష్మి అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# శ్రీమాత ఆరోగ్య ధామం - సికింద్రాబాద్ లో రెండవ శాఖ ప్రారంభం

**తెలుగు జ్యోతి హైదరాబాద్, 21 ఆగస్టు 2026:**





శ్రీమాత ఆరోగ్య ధామం - మల్టీ-స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్స్, హైదరాబాద్, తన రెండవ శాఖను ఈ రోజు ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ లో ప్రారంభించి, స్వచ్ఛమైన ఆయుర్వేదం మరియు సమగ్ర ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే తన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ అతిథులు, ప్రముఖ వైద్యులు, శ్రేయోభిలాషులు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు హాజరయ్యారు. శ్రీమాత ఆరోగ్య ధామం తన ప్రయాణాన్ని దాదాపు తొమ్మిది సంవత్సరాల క్రితం గచ్చిబౌలిలో ప్రారంభించింది. శారీరక, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సుకు సమగ్ర విధానంతో కూడిన స్వచ్ఛమైన ఆయుర్వేద ఆధారిత ఆరోగ్య సంరక్షణను అందించాలనే దృష్టితో ఇది స్థాపించబడింది. సంవత్సరాలుగా, వ్యక్తిగత సంరక్షణ మరియు ఆయుర్వేద ఆధారిత ఆరోగ్యం పట్ల దాని నిబద్ధతతో రోగులు మరియు కుటుంబాల నమ్మకాన్ని సంపాదించింది. సికింద్రాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజల నుండి తమ ఇళ్లకు దగ్గరలో నాణ్యమైన ఆయుర్వేద ఆరోగ్య సంరక్షణ కావాలని పెరుగుతున్న డిమాండ్ కు ప్రతిస్పందనగా సికింద్రాబాద్ శాఖ ఏర్పాటు చేయబడింది .ఈ కొత్త కేంద్రంలో ఆయుర్వేద సంప్రదింపులు, పంచకర్మ చికిత్సలు, ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలు, జీవనశైలి మార్గదర్శకత్వం, యోగా మరియు సమగ్ర వెల్నెస్ సేవలు అందించబడతాయి. వ్యక్తిగతమైన, రోగి-కేంద్రీకృత సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ సందర్భంగా శ్రీమాత ఆరోగ్య ధామం యాజమాన్యం మాట్లాడుతూ, "ఈ రెండవ శాఖ కేవలం మా ఆసుపత్రి విస్తరణ మాత్రమే కాదు. నగరంలోని ఈ ప్రాంతంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మమ్మల్ని ప్రోత్సహిస్తూ, అభ్యర్థిస్తున్న మా కమ్యూనిటీలోని ఎంతోమంది సభ్యుల చిరకాల ఆకాంక్ష నెరవేర్పు. సంవత్సరాలుగా మాకు లభించిన ప్రేమ, నమ్మకం, ప్రోత్సాహం మరియు ఆశీస్సులు ఈ తదుపరి అడుగు వేయడానికి మాకు విశ్వాసాన్ని ఇచ్చాయి. స్వచ్ఛమైన ఆయుర్వేదం మరియు కరుణతో కూడిన సమగ్ర ఆరోగ్య సంరక్షణ ద్వారా సమాజానికి సేవ చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. యాజమాన్యం తమ ప్రయాణంలో నిరంతరం స్ఫూర్తి, ప్రోత్సాహం మరియు ఆశీస్సులు అందిస్తున్న శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీకి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కమ్యూనిటీకి, రోగులకు, వైద్యులకు, శ్రేయోభిలాషులకు మరియు మద్దతుదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. సికింద్రాబాద్ శాఖ ప్రారంభంతో, శ్రీమాత ఆరోగ్య ధామం స్వచ్ఛమైన ఆయుర్వేద ఆరోగ్య సంరక్షణను సమాజంలోని పెద్ద వర్గానికి అందుబాటులోకి తీసుకురావాలని, నివారణ ఆరోగ్య సంరక్షణ, చికిత్స మరియు దీర్ఘకాలిక శ్రేయస్సు కోసం సమగ్ర విధానంగా ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడంలో తోడ్పడాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**శ్రీమాత ఆరోగ్య ధామం గురించి**

శ్రీమాత ఆరోగ్య ధామం హైదరాబాద్ లోని ఒక మల్టీ-స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్, ఇది ఆయుర్వేదం, పంచకర్మ, యోగా మరియు సమగ్ర వెల్నెస్ సేవలను అందిస్తోంది. ఇప్పుడు సికింద్రాబాద్ లో రెండవ శాఖను స్థాపించడంతో, ఈ సంస్థ సమాజానికి స్వచ్ఛమైన, కరుణతో కూడిన మరియు సమగ్ర ఆయుర్వేద ఆరోగ్య సంరక్షణను అందించాలనే తన లక్ష్యాన్ని కొనసాగిస్తోంది. విచారణ �డ అపాయింట్మెంట్ల కోసం - సికింద్రాబాద్ శాఖ ఆయుర్వేద సంప్రదింపులు, పంచకర్మ, చికిత్సలు, యోగా మరియు ఇతర సేవలకు సంబంధించిన విచారణ **మరియు అపాయింట్మెంట్ల కోసం:** 79977 32732శ్రీ మాత ఆరోగ్య ధామం -- మల్టీ-స్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్స్ గచ్చిబౌలి । సికింద్రాబాద్ । హైదరాబాద్

## మాజీ సర్పంచ్ చంద్రకళ మృతికి సంతాపం





**మంబాపూర్ గ్రామానికి తీరని లోటు:**

చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామపంచాయతీ తొలి మహిళా సర్పంచ్ జంగ చంద్రకళ గుండెపోటుతో గురువారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రకళ మృతి మంబాపూర్ గ్రామానికి, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని గోవర్ధన్ రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శుక్రవారం మంబాపూర్‌లో జరిగిన చంద్రకళ అంత్యక్రియల్లో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని, ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దొప్పలపూడి వినోద్ కోమలిక దంపతుల నూతన గృహప్రవేశం ..



**హాజరైన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు..**

**తెలుగుజ్యోతి, మియాపూర్ ఆగష్టు 21:**

శుక్ర వారంరోజు దొప్పలపూడి వినోద్ చౌదరి నూతన గృహ ప్రవేశం సందర్భంగా వినోద్ చౌదరి ఆహ్వానం మేరకు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దోనేపూడి రమాదేవి దంపతులు హాజరై పూజాకార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసిన దొప్పలపూడి వినోద్ చౌదరి కోమలిక దంపతుల కి నూతన వస్త్ర , తాంబూలాలు అందించి,ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వంకినేని రవి, బాషా, సురేంద్ర, గోపి, అభి, శేఖర్ నాయుడు, ఏం ఆర్ కే చౌదరి, బాలు, పవన్, పెదబాబు, తులసి, యశ్వంత్. కమలాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని. శుభాకాంక్షలు తెలిపి వారు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది.

## రాగం సుజాత యాదవ్ దశదినఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఆర్ పి టీమ్..



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 21:**

శేరిలింగంపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సతీమణి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ ఎంవెల్ఫేర్ బోర్డు మాజీ చైర్ పర్సన్, సంఘ సేవకురాలు రాగం సుజాత యాదవ్ దశదినఖర్మ కార్యక్రమంను శుక్రవారం రోజు నల్లగండ్ల లోని వారి నివాసంలో మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు, రాజశేఖర్ , చంద్రిక ప్రసాద్, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు కడారి రాజు, కోటమ్మారి శ్రీనివాస్, సి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొని సుజాత యాదవ్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకి ఈ సందర్భంగా సంతాపం ను తెలియజేశారు.

